క్లుప్తంగా

సేవలతోనే గుర్తింపు



ఎంఈఓలు, బదిలీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కంచిలి: విధి నిర్వహణలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంఈఓలు ఎస్.శివరాం ప్రసాద్, కె.చిట్టిబాబు అన్నారు. మండలంలోని పద్మతుల గ్రామ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతల్లో ఇద్దరు ఎంఈఓలు, బదిలీ ఉపాధ్యాయులు రెల్ల కామరాజు, తూతిక ఉమామహేశ్వరరావు, సదాశివుని రవీంద్ర, జబీనా సుల్తానా ఉన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి.కృష్ణారావు, ఉపాధ్యాయులు తారకేశ్వరరావు, శ్రీనివాసరావు, గోపి, భాస్కరరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బారువ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది

సోంపేట: రాష్ట్రస్థాయి అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలకు బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్టియర్ చదువుతున్న ఎం.శ్రావణి, ఆర్.కోకిల ఎంపికయ్యారని ప్రిన్సిపల్ పండి రామకృష్ణ తెలిపారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 21, 23 తేదీల్లో పోటీలు జరగనున్నాయని చెప్పారు. వీరిని మంగళవారం అభినందించారు.

బీమా చేయించుకోండి



అవగాహన కల్పిస్తున్న జడ్యాడ జయరాం

నందిగాం : సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు వైఎస్సార్ సీపీ అందజేస్తున్న బీమా సదుపాయాన్ని ఈ నెల 25లోగా చేయించుకోవాలని జగనన్న సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జ్ జడ్యాడ జయరాం అన్నారు. మంగళవారం పెద్దలవునిపల్లి సచివాలయ పరిధిలోని కన్వీనర్లు, గృహసారథులకు జేసీఎస్ సైన్యం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్, అట్టాడ శ్రీనివాసరావు, పూడి ఆశారాణి, తమిరె ఫల్గుణరావు, పోలాకి మోహనరావు, తమిరె బలరాం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ పూజలు



మండపల్లిలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని మండపల్లి, బలరాంపురం గ్రామాల్లో విశ్వకర్మ త్రిరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండపల్లిలో అన్నదానం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పిట్ట శశిరేఖ, పిట్ట మామయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్‌కు అండగా..



నగదు అందిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని యువ చైతన్య మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యుడు జోగారావు అనారోగ్యానికి గురికావడంతో మంగళవారం యూనియన్ సభ్యులు రూ.10వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, జి.కె.రమణ, నీలాపు పోలయ్యరెడ్డి, శ్యామలరావు, అశోక్‌కుమార్, ఆనందరావు, శ్రీనివాసరావు, తిరుపతిరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

28 మందికి కొత్త పింఛన్లు



పింఛన్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని చినబడాం సచివాలయం వద్ద మంగళవారం 28 మంది కొత్త లబ్ధిదారులకు వైఎస్సార్ పింఛన్ కానుక అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, కౌన్సిలర్ దువ్వాడ రమణయ్య, కో–ఆప్షన్ సభ్యుడు రోణంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: రత్తకన్న తోటవీధిలో అర్ధవిఘ్నేశ్వర మహాగణపతి



కంచిలిజలియాపుట్టుగ కాలనీలో




కంచిలి: మఠం కంచిలిలో గణనాథుడు



ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురంలో కొలువైన వినాయకుడు



కవిటిబొరివంకలో కొలువుదీరిన హరిద్రాగణపతి



కాశీబుగ్గ: బ్రాహ్మణతర్లా కోర్నివీధిలో..



కాశీబుగ్గ: గణపతి పూజలో మంత్రి సీదిరి అప్పలరాజు, శ్రీదేవి దంపతులు



వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారథిలో గణనాథుడు



వజ్రపుకొత్తూరు రూరల్: వంకులూరులో పూజలు చేస్తున్న భక్తులు



నందిగాం: పురాతన వినాయక విగ్రహానికి పూజలు


దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా!

వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పల్లె పట్టణం అన్న తేడాలేకుండా ప్రతిచోటా గణనాథుడు కొలువుదీరాడు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలతో పాటు భక్తుల ఇళ్లల్లోనూ పూజలందుకున్నాడు. నవరాత్రి వేడుకల సందర్భంగా అంతటా ఆధ్యాతిక వాతావరణం వెల్లివిరిసింది.

– సాక్షి నెట్‌వర్క్



కంచిలి:స్టేట్‌బ్యాంకు కూడలిలో..



టెక్కలి: భవానీనగరలో..



సోంపేట: బారువ జగన్నాథ స్వామి దేవాలయం వద్ద..



కోటబొమ్మాళి: విద్యుత్‌నగర్ కాలనీలో..



సోంపేట: పలాసపురం పంచాయతీలో..



కాశీబుగ్గ: టెక్కలిపట్టణంలో..



కవిటి: ప్రగడపుట్టుగలో గణపతి పూజా వేడుకలు



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరులో శివరూప గణపతి



సంతబొమ్మాళి: నౌపడలో వినాయక విగ్రహం



టెక్కలి: లక్ష్మీనృసింహ ఆలయం ఎదురుగా..



టెక్కలి: కృష్ణచంద్రమఠం వద్ద దశావతార రూపం



పలాస: గరుడఖండి ప్రాథమిక పాఠశాలలో..



కాశీబుగ్గ: ఓంశాంతి ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు



ఇచ్ఛాపురం: పురుషోత్తపురంలో కుంకుమపూజలు



కాశీబుగ్గ:21వ వార్డు గాంధీనగర్‌లో..



కోటబొమ్మాళి: ప్రకాష్‌నగర్ కాలనీలో ..



కవిటి: సినిమాహాల్ వీధిలో గణనాథుడు

మేలు పొందితే అండగా నిలవండి



పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి

నందిగాం: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, లబ్ధిపొందిన వారు ప్రభుత్వానికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి పిలుపునిచ్చారు. మంగళవారం నందిగాం మండలం పెద్దలవునిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ హయాంలో పథకాలు పొందాలంటే ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. అర్హత ఉంటే వలంటీర్లే ఇంటికి వచ్చి పార్టీలకు అతీతంగా పథకాలు వర్తింపజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అట్టాడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ పూడి ఆశాలత, సీనియర్ నాయకులు సంపతిరావు రాఘవరావు, దువ్వాడ హైందవి, మోహన్, దువ్వాడ నవీన, వైస్ ఎంపీపీ సువ్వారి వసంతరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, తమిరె ఫాల్గుణరావు, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, తమిరె బలరాం, కంచరాన శ్రీధర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చౌకబారు రాజకీయాలు మానుకోవాలి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మందస: నిరసనల పేరిట అడ్రస్‌లేని వారిని పలాసకు తీసుకువచ్చి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేయించడం తెలుగుదేశం నాయకులు శివాజీ, శిరీషాకు తగదని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మందస పట్టణంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ చౌకబారు రాజకీయాలు చేస్తే తాము దీటుగా స్పందించగలుగుతామన్నారు. ముందు చేసిన ధర్నాలో అనారోగ్యానికి గురైన శివాజీ మళ్లీ ధర్నాలో పాల్గొనడం కేవలం నటన మాత్రమేనని అన్నారు. టీడీపీ రాజకీయాలకు అమాయకులు బలైపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టానురాజ్యంగా మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేస్తే దాన్ని ప్రభుత్వంపై రుద్దడం సరికాదన్నారు. సమావేశంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జిల్లా కార్యదర్శి దల్లి జానకిరావురెడ్డి, మందస పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, సర్పంచ్ గుసిరి వెంకటరావు, కర్రి గోపాలకృష్ణ, ఎంపీటీసీ కంచిబెహరా, నాయకులు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, యర్రగుంట్ల కృష్ణమోహన్, మట్ట ఆనందరావు, బరాటం జయప్రకాష్, దువ్వు జగదీష్, మార్పు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

బాధితునికి ఆర్థిక సాయం

వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామానికి చెందిన బి.రమేష్ కొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు మంగళవారం బాధితునికి రూ.8 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఉదయ్‌సాగర్, ప్రతినిధులు ప్రదీప్, కిరణ్, దామోదర్, మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

కోటబొమ్మాళి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో విద్యుత్ వాడకం, బిల్లులు, లైన్ సమస్యల పరిష్కారంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏడీ విష్ణుమూర్తి, ఏఈ బి.వి.సురేష్ తెలిపారు. వినియోగదారులు హాజరై సమస్యలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

జగనన్న పౌష్టికాహారం పంపిణీ

కోటబొమ్మాళి: స్థానిక మేజరు పంచాయతీలోని 1, 2 వార్డుల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులకు, బాలింతలకు సర్పంచ్ కాళ్ల సంజీవరావు చేతులమీదుగా మంగళవారం జగనన్న పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీ, భద్రమ్మ, ఏఎన్‌ఎం గౌరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నంది పురస్కారాలు



సోంపేట : సోంపేట పట్టణానికి చెందిన నటరాజ నాట్య కళామండలి విద్యార్థులు నంది పురస్కారాలు అందుకున్నారని నాట్య కళా మండలి శిక్షకురాలు కామేశ్వరి మంగళవారం తెలిపారు. పిఠాపురంలో హరిహర నాదేశ్వర సేవా ట్రస్ట్, నాట్యాంజలి అకాడమీ కాకినాడ సౌజన్యంతో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన నృత్యాంజలి సంగీత నృత్యోత్సవ పోటీల్లో సీనియర్ విద్యార్థులు ఇడ్డి వాసుదేవ, కొంచాడ శ్రీలక్ష్మి, గొల్లపూడి శృతిహాసన్, పొందూరు జాస్మిత, పిల్లి ద్రాక్షాయని, ఆశ్రితలను నంది పురస్కారాలో నిర్వాహకులు సత్కరించారు. జూనియర్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

ఏటీఎం మోడల్ సాగు లాభదాయకం

కంచిలి: నిరంతర ఆదాయం వచ్చే (ఏటీఎం) మోడల్‌లో తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల పంటల సాగుతో అధిక ఆదాయాన్ని పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ టి.శివానందం పేర్కొన్నారు. అంపురం గ్రామంలో గడ్డం కృష్ణారావుకు చెందిన 20 సెంట్ల పొలంలో ఎ.టి.ఎం.మోడల్‌లో వివిధ రకాల పంటలను సాగుచేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా మంగళవారం చేపట్టారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీలు బి.పుష్పలత, విజయలక్ష్మి, భవానీ, రేవతి, మీనా, కల్పన పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని కుటుంబానికి సాయం



మందస : భోగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు ఇంటి బెహరా కురా అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఆయన భార్య భారతికి ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్(ఆపోటా) ప్రతినిధులు రూ.70వేలను మంగళవారం పాత్తంగిలోని ఆమె నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి, ఒడియా డీఐ దుర్గాప్రసాద్ చౌదరి, మాజీ ప్రధాన కార్యదర్శి సురేష్‌చంద్రపండా, మందస ఆపోటా కార్యదర్శి అరుణ్‌కుమార్‌పాడి, ఒడియా ఉపాధ్యాయులు సింహాచలపతి, భగవాన్‌రాళో, ప్రవీణ్‌ప్రధాన్, కంసు ఖగేశ్, ప్రసాద్‌పాత్రో, వైకుంఠబెహరా, సవర దుర్యోధన, జగదీశ్‌బడిత్యా పాల్గొన్నారు.

23న పైల చంద్రమ్మ వర్ధంతి సభ

పలాస: టెక్కలి అంబేడ్కర్ భవన్‌లో ఈ నెల 23న కామ్రేడ్ పైల చంద్రమ్మ వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు కాశీబుగ్గ సీపీఎంఎల్ కార్యాలయంలో మంగళవారం కరపత్రం ఆవిష్కరించారు.